Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 241 20 ఆదివారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



మిగతా 2 లో

### త్యాగాల చరిత్ర

## గాంధీ కుటుంబాలది

### దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుటంబానిది

### హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది

### రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు

**హైదరాబాద్,అక్టోబర్ 19 (తెలంగాణ సమాజం):** తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు.

### మూసీ పేరుతో ప్రజాధనాన్ని

## లూటీ చేసే యత్నం



మిగతా 2 లో

### మురకినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు

### ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి

### నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ సమాజం):** మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు.

## రేంవత్ సర్కార్‌కు బండి అండ

### ప్రభుత్వాన్ని కాపాడేందుకు

### తంటాలు ట్విట్టర్ వేదికగా కెటిఆర్

### విమర్శలు మద్యం ధరలపై ధ్యా

### తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

**హైదరాబాద్,అక్టోబర్19(తెలంగాణ సమాజం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.



మిగతా 2 లో

## కెటిఆర్, హరీష్‌లు బుద్ధి వుంటే మాట్లాడుతున్నారా?

### లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద

### పడుతారా అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు

### చెబుతారా మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్.. చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, హరీష్‌కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా.. అసెంబ్లీ, పార్లమెంట్ లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా.. కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు' అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని.. ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్టీపీలతో సమస్య పరిష్కారం కాదని.. స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్-ఎల్‌బీసీ అని తెలిపారు.



మిగతా 2 లో



### మంత్రివర్గ ఉపసంఘం నివేదిక

## ఆధారంగా రైతుభరోసా

### వచ్చే సీజన్ నుంచి

### పంటబీమా పథకలం అమలు

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):** లతెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చిన తర్వాత రాబోయే సీజన్ నుంచి రైతుభరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట బీమా పథకం వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని వెల్లడించారు.

## కేటీఆర్..ఎక్కువగా అరవకు

### కాంగ్రెస్, మీరు ఇద్దరూ ఒక్కటే

### ఫోన్ ట్యాపింగ్‌లో మ్యా ఫిక్సింగా నిజామా కాదా?

### గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్



మిగతా 2 లో

**హైదరాబాద్,అక్టోబర్19(తెలంగాణ సమాజం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాం కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్ దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుపున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది.



మిగతా 2 లో

## మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

### పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని

### బిజెపి ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

**న్యూఢిల్లీ,అక్టోబర్19(తెలంగాణ సమాజం):** మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. అందుకే మొన్నటి పార్టమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించారు. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం అవుతోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజెపి గెలిచింది. దీంతో ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. ఇప్పటికీ మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరు. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు.

తెలంగాణ సమాజం

# సంపాదకీయం

## కక్షసాధింపు కేసులతో మసకబారుతున్న ప్రభ !

రాజకీయ అవినీతిపై మోడీ తన పదేళ్ల పాలనలో ఒక్క నేతపైనా కేసును రుజువు చేయించలేక పోయారు. కేవలం విచారణలు, జైళ్లు, బెయిళ్లు లాగా కథ నడుస్తోంది. మొన్నటికి మొన్న ఆప్ నేత సత్యేంద్ర జైన్ దాదాపు రెండేళ్ల తరవాత జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. అంతకుముందు సిసోడియా, కేజ్రీవాల్, కవిత, హేమంత్ సోరెన్ వంటి వారు కూడా బెయిల్‌పై వచ్చారు. ఈ అందరిలో ఒక్కరిపైనా కేసులు రుజువు కాలేదు. దీనినిబట్టి ఇడి, సిబిఐల సమర్థతపైనా అనుమానాలు వస్తున్నాయి. అంతేగాకుండా ఇవన్నీ కూడా కేవలం రాజకీయ కక్షసాధింపు కేసలుగానే ప్రజలు ఆలోచిస్తున్నారు. నిజానికి అవినీతి కేసుల్లో నిక్కచ్చిగా వ్యవహరించడడం లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఎపిని అడ్డగోలుగా ఐదేళ్లు పాలించి, అక్రమాలకు పాల్పడ్డా కేసులు లేకుండా పోయాయి. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డా కనీసం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఇలా నేతల అవినీతిపై ఆరోపణలు చేసింది సాక్షాత్తు ప్రధాని మోడీయే. అయినా అవి విచారణకు నోచుకోలేదు. ఒక్కరు కూడా శిక్షార్హులు కాలేదు. దీనికంతటికీ కేసుల్లో బలం లేకపోవడం లేదా చిత్తశుద్ధి లోపించడం వటంటి కారణాలు కావచ్చు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతిని దునుమాడాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను శిక్షించాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే.. అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. కేజ్రీవాల్, సిసిఓడియా, సత్యేంద్ర జైన్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ లాంటి వారిని వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరుతో ఒరిగిందేమీ లేదు. కేసుల్లో బలం లేకపోవడం, రుజవులు సంపాదించకపోవడం, కేవలం వేధింపు చర్యగానే చూడాలి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులుగా రాజ్యమేలిన కెసిఆర్, జగన్‌లను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. కవితను అరెస్ట్ చేసి జైలులో పెట్టినా కేసు నిలబడలేదు. దీంతో ప్రజలే తీర్పును ఇచ్చారు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి అవినీతికి పాల్పడ్డ కెసిఆర్, జగన్‌లను అధికారానికి దూరం చేశారు. ఐదేళ్లపాటు ఎపిలో జగన్ బెయిల్‌పై ఉన్నా మోడీ పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రినే అరెస్టు చేయించింది. ఢిల్లీ, జార్ఖండ్‌లలో సిఎంలను అరెస్ట్ చేయించి మోడీ చరిత్ర సృష్టించారు. ఈడీ చర్యల కారణంగా దానికి ఉన్న ప్రతిష్ట దిగజారింది. సిబిఐ ప్రతిష్టా దిగజారింది. ఈ రెండు సంస్థలు దర్యాప్తులో పెద్దగా పురోగతి సాధించలేక పోతున్నాయి. ఎపిలో వైఎస్ వివేకనందరెడ్డి హత్య కేసును ఛేదించలేక పోయారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాము, తమ కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ కేసులు ఎదుర్కొన్న నేతలు వ్యాఖ్యానించారు. ఇకపోతే కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు జార్ఖండ్‌లో సోరేన్‌కు మాత్రమతప్పలేదు. ప్రజలు ఇలాంటి దర్యాప్తులపై ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. తాజాగా సిబిఐ, ఈడీ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకత వస్తోంది. . నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ కొందరిని మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గూటిలో లేని వారికే వేధింపులు రావడం గమనించవచ్చు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు చేస్తున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్‌ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఎందుకంటే కవిత జైలుకు వెళ్లడం, బెయిల్‌పై రావడం తప్ప దర్యాప్తులో పురోగతి లేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారం ఇప్పటికీ సాగుతోంది. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇప్పటికైనా సిబిఐ,ఇడిలను పటిష్టం చేయాలి. రాజకీయాలకు దూరంగా స్వతంత్రంగా అవి పనిచేసుకునేలా చేయాలి. అప్పుడే అవినీతి నేతలకు వణుకు పుడుతుంది.

# కేటిఆర్..ఎక్కువగా అరవకు

మొదటిపేజీ తరువాయి

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

# మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

మొదటిపేజీ తరువాయి

ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు.తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలె కాంగ్రెస్ గొడుగు కింద బలంగా మారుతాయి. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను వెంటాడుతోంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. అయితే ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు.

# మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసే యత్నం

మొదటిపేజీ తరువాయి

బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్తు తేవాలని నిర్ణయించామన్నారు. గోదవారి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷-లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇం÷-లడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి గ్రాఫిక్స్ మాయాజాలానికి మిడిగా ఆగం కావొద్దన్నారు. మూసీలోని మురికి నీరు ఎస్టీపీలో ఎలా శుభ్రం అవుతుందో కేటీఆర్ చూపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ఎ÷-లాంట్ల ఏర్పాటును కేటీఆర్ చేపట్టారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. రూ.3800 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛమైన నీరు మూసీలోకి వదలాలని ఈ ఎస్టీపీలను నిర్మిస్తున్నామని తెలిపారు. మూసీపై 15 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని భావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని, ఎస్టిమేషన్ లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే బీఆర్‌ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రజలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

# త్యాగాల చరిత్ర గాంధ్య కుటుంబాలది

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్‌ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

# కెటిఆర్, హరీష్‌లు బుద్ధి వుంటే మాట్లాడుతున్నారా?

మొదటిపేజీ తరువాయి

ఎస్ఎల్‌బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఎ÷-లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ.. కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు తిరిగి వేల కోట్లు సంపాదించి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని డబ్బులు సంపాదించారంటూ మండిపడ్డారు. కేటీఆర్.. నల్గొండ మంత్రులు రెచ్చగొడితే రెచ్చి పోరని, స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని స్పష్టం చేశారు. అసలు కేటీఆర్, హరీష్ రావులు నాయకులే కాదని అన్నారు. అన్నింటిలో భాగస్వామ్యాలు ఉన్నాయని.. నారాయణ సంస్థల్లో హరీష్‌కు వాటా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డికి ఏమీ తెలియదని.. ఆయన గురించి మాట్లాడం వేస్ట్ అంటూ కామెంట్స్ చేశారు. ఆయన రాజకీయ నాయకుడు కాదన్నారు. కేటీఆర్, హరీష్ దొంగలని... అందుకే వాళ్ళ విషయాలు అందరికీ తెలియాలని మాట్లాడుతున్నానన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలిసి కాళ్ళు పట్టుకుని మరీ ఇండియాకు రావొద్దని బ్రతిమిలాడినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ వాళ్లంటే ఎందుకు అంత కోపమని ప్రశ్నించారు. 'విషం పెట్టి చంపండి, లేదంటే మేమే చచ్చి పోతాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్ మూసీ ప్రజలను రెచ్చ గొడుతున్నారుని.. వాళ్ళ ఇంటి వద్ద ఎక్కడపడితే అక్కడ శాంతియుత పద్ధతిలో నిరసన చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# రేంవత్ సర్కార్‌కు బండి అండ

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పించన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు.

# రోడ్ మరమత్తులు చెపించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంక్ డోత్ కొమ్మలు నాయక్

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 19**

మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం కాలని లో డ్రైనేజీ నీరు వర్షం పడినప్పుడు వర్షపు నీరు ఎక్కువై రోడ్డుపై ప్రవహిస్తుండడం వలన వచ్చి పోయే వాహనదారులు జారి పడటం యాక్సిడెంట్లు కావడం జరుగుతుంది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు దృష్టికి తీసుకువెళ్లగా తను వెనువెంటనే స్పందించి విషయం తెలుసుకొని అప్పటికప్పుడు జెసిపిని రప్పించి రోడ్డుపై నీరు రాకుండా చేయడం జరిగినది అందుకు గాను వడ్డెర గూడెం గ్రామ ప్రజలు వాంకుడోతు కొమ్మాలు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మండల,కార్యదర్శి సూర గంగయ్య టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్ గూడూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు కుంచపు సాంబయ్య అరకుల కళ్యాణ్, సూర వంశీ, ఓర్సు ప్రసాద్, ఓర్సు వెంకన్న, ఓర్సు శ్రీనివాస్, బొంత సాంబయ్య, సంపంగి వెంకన్న, ఓర్సు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 19**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నీ వెంగంపేట గ్రామములోని నిరుపేద కుటుంబానికి చెందిన పత్రి నరసయ్య గారు అనారోగ్యంతో మరణించడంతో వారి యొక్కకుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేస్తూ దహనసంస్కార ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 10000/-అక్షరాల పదివేల రూపాయలు అందించి, కుటుంబానికి అండదండగ ఉంటామని హామీఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు కుందూరు శోభన్ రెడ్డి చిన్నాయేల్లాపూర్ మాజీ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్ మాజీ గ్రామ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ,ధౌటిరెడ్డి రాఘవ రెడ్డి,కట్ల వెంకట్ రెడ్డి, ఎర్రబోతుల యాదగిరి, మడిపెల్లి రాజు,గంధం సుదర్శన్ రెడ్డి,నానబాల సాయిలు, బొడ్డు సంతోష్, గుగులోత్ చక్రు,గుగులోత్ మంగీలాల్, మల్యాల సూరయ్య,జరుపుల బిక్కు,జరుపుల నర్సింహా,తొగరి రామారావు,నానబాల కుమారస్వామి(లింగయ్య),అల్వాల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు



# టీజీఎటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 19**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో శనివారం టీజీఎటిఎఫ్ రోజున నూతన కమిటీ ఎన్నిక జరగ గా నూతన కమిటీ అధ్యక్షులు తురస వెంకటేశ్వర్లు( పీడీ ) ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వర్లు (పీడీ ) ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీజీఎటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాష్ట్ర గౌరవ సలహా దారులు వాసం కుమారస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసం నాగేశ్వరావు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ రావు జిల్లా ప్రచార కార్యదర్శి చుంచ రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు మాడె రామకృష్ణ జిల్లా కార్యదర్శి పూనెం లక్ష్మి నారాయణ వాసం కృష్ణ బయ్యారం మండలం అధ్యక్షులు గీతపల్లి కృష్ణ కొత్తగూడెం మండలం అధ్యక్షులు తూరస భూమయ్య కార్యదర్శి జోగా రవి కేసముద్రం అధ్యక్షులు పూనెం కిరణ్ పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ స్వర్ణోత్సవ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ప్రీతం

**తెలంగాణ సమాజం, కాప్రా/ అక్టోబర్ 19:**

నవంబరులో జరగబోయే ఎస్సీ కార్పొరేషన్ స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ అలాగే ముఖ్య మంత్రి తో ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించి గత పాలకుల తప్పిధాలపై, కార్పొరేషన్ సమస్యలపై చర్చించడం జరిగింది. రాష్ట్రంలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



# ఎమ్మెల్సీ గా మరల నర్సిరెడ్డి గారిని గెలిపించుకుందాం టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి )అక్టోబర్ 19**

నల్గొండ, ఖమ్మం , వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సి ఎన్నిలలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధి లో నల్గొండ, ఖమ్మం , వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు శనివారం గూడూరు మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు మరియు సభత్వ నమోదు కార్యక్రమాలలో భాగంగా గురుకులాలు, కళాశాలలు, పలు ఉన్నత పాఠశాలలో ప్రచారకార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చట్ట సభల్లో ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతులు కావడంలో ముఖ్యపాత్ర వహించారని, అదేవిధంగా కేజిబివి పాఠశాలలు ,ఆదర్శ పాఠశాలలు , గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుక గా ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏ సమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని, తన నియోజకవర్గ అభివృద్ద నిధులను మొత్తం పాఠశాల అభివృద్ధికే కేటాయించారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికి కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్ తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తు నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు నల్గొండ, ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ స్థానంకు గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు షెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని అదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు ఓటర్ జాబితా పై అభ్యంతరాలను డిసెంబర్ తొమ్మిది వరకు కొనసాగుతుందన్నారు పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివర లో గాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని జరిగే అవకాశం ఉందని వారన్నారు అందువల్ల యుటిఎఫ్ కార్యకర్తలు , నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు నమోదు చేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందన్నారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ , జిల్లా కార్యదర్శి బిక్షపతి , గూడూరు మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ రవీందర్, కార్యదర్శి దేవేందర్ లు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# సీతానాగరం పాఠశాలలో పిటిఎం (ఉపాద్యాయ తల్లిదండ్రుల) సమావేశం

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 19**

విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం నాడు ఉపాధ్యాయ తల్లిదండ్రుల(పిటిఎం) సమావేశం ఏర్పాటు చేయనైనదని గూడూరు మండలంలోని సీతానగరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ అన్నారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులు,అంగన్వాడి సిబ్బంది తో కలిసి సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి గ్రామస్తులు, తల్లి తండ్రులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి,పాఠశాల సిబ్బంది రమ్య,శ్రీలత,వీరమ్మ తో పాటు తల్లితండ్రులు పాల్గొన్నారు.



# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

## కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన లెఫ్టినెంట్ గవర్నర్

**శ్రీనగర్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో దిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా..మొదటి శాసనసభా సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది.

# దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ లకు కరెంటు అంతరాయంపై విద్యుత్ ఫోరమ్ లో ఫిర్యాదు!!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 20**

శనివారం రోజు మహబూబ్నగర్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూట్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్ సర్కిల్ మహబూబ్నగర్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ పోర%శీ% జడ్చర్లలో ఎలక్ట్రిసిటీ డి ఈ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. దీనికి సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మరియు డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. దివిటీపల్లి డబుల్ బెడ్రూంలో విద్యుత్తు అంతరాయంపై ఫోరంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వరదగాలన్న ,డబల్ బెడ్ రూమ్ ఐక్యవేదిక కార్యదర్శి కడియాల మోహన్, ప్రచార కార్యదర్శి కొత్తగొల్ల రామాంజనేయులు ఫోరంలో ఫిర్యాదు చేస్తూ, డబల్ బెడ్ రూంలో రోజుకు పది పదిహేను సార్లు విద్యుత్తు రావడం, పోవడం వల్ల లోఓల్టేజ్ ,వల్ల ఫ్రిజ్జులు ,కూలర్లు, బల్బులు ,ఎలక్ట్రిసిటీ పరికరాలన్నీ కాలిపోవడం జరుగుతుందని ,వర్షం వచ్చినా ,గాలి వచ్చినా కరెంటు ఉండడం లేదని ,రాత్రి వేళలో కరెంటు పోవడం వల్ల దొంగల బెడద ,పాములు, విషపురుగులు, కప్పలు, తేళ్లు ఇండ్లలోకి రావడం వల్ల అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని. మరోవైపున కరెంటు పోవడం వల్ల రాత్రి వేళల్లో నిద్రలేక ఇబ్బందుల గురైతున్నారని . రక రకాల సమస్యలకు గురైచున్నారని .పరీక్షల టైంలో కరెంటు లేక పోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని. ఈ విషయమై తక్షణమే విద్యుత్ పోరం అధికారులు చర్యలు చేపట్టి కొత్త (ట్రాన్స్ఫార్మ్) సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, విద్యుత్తు కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్ పోరానికి ఫిర్యాదు చేశారు. ఫోరమ్ అధికారులు పి నాగేశ్వరరావు ఫోరం చైర్ పర్సన్, రామాంజ నాయక్ మెంబర్ ఫైనాన్స్ ,పివి రమేష్ ఎలక్ట్రిసిటీ %ంవ%, డిఇ చంద్రమౌళి, ఎస్ ఏ ఓ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.




# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోస

**నెక్కొండ అక్టోబర్ 20 తెలంగాణ సమాజం**

మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా దశ దిన కర్మకు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ తరగతి మిత్రులు 55 వేల రూపాయలను మృతుడి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి,సూత్రపు శ్రీ వేణి పెరు మీద ఎస్ బి ఐ(ఎస్బిఐ) నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందించడం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము,కనకం రాజేష్,బరిగెల మహెష్ బి.శ్వేతా,ఎస్ డి త్రైసిన్,జి.రాజు,షేక్ సపీర్,ఎల్ రమేష్, రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి.హెచ్ నరేష్, బి.రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ ఫోరమ్ వేములపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా నల్లగంతుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తండు నాగేష్ నియామకం

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమ ఫోరమ్ వేములపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా నల్లగంతుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా తండు నాగేష్ ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ తెలిపారు ఇందుకు రాష్ట్ర అధ్యక్షులు కి, సహకరించిన జిల్లా అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ నిజమైనా తెలంగాణ వాధులను, కళాకారులను,గుర్తించి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు త్వరలో మండల కమిటీని పూర్తి చేసి గ్రామ కమిటీలను కూడా నిర్మాణం చేస్తానని మండల కమిటీ అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు తెలిపారు



# జీవో 29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర

## బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

జీవో 29 వెనుక రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర దాగి ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చింది. జీవో 29 వల్ల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందనేది వాస్తవం. గ్రూప్-1 రద్దు చేయాలని ఎవరూ అడగట్లేదు, వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నారు. భారాస ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. పరీక్ష పూర్తయిన తర్వాత కోర్టు రద్దు చేస్తుందనే భయం అభ్యర్థుల్లో ఉంది. సోనియాగాంధీ జన్మదినం రోజున ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటారో తెలియదు. గ్రూప్-1 అభ్యర్థులపై రోజూ లాఠీఛార్జి జరుగుతోంది. వారిది న్యాయమైన డిమాండ్. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి.

# పుస్తకాలు పట్టుకొని చదువుకునే చేతులతో చీపుర్లతో ఉడుస్తున్న పిల్లలు

పాఠాలు వినాల్సిన సమయంలో పనులు చేస్తున్న బీసీ హాస్టల్ సిబ్బంది వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ సిబ్బంది నిర్వాకం

చీపుర్ల తో ఉడుస్తున్న పిల్లలు ఇదేమని అడిగితే పంతన లెని సమాధానం

**దోమ అక్టోబర్ 20తెలంగాణ సమాజం రిపోర్టర్**



పాఠాలు చెప్తారని పాఠశాలకు పిల్లలను పంపిస్తే బీసీ వసతి గృహాల్లో పనులు చేయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని గల బీసీ హాస్టల్లో సిబ్బంది పిల్లలతో కసు వుడిపిస్తున్నారని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. ఇదేంటి సార్ పిల్లలతో ఇలా చేస్తున్నారని కొందరు అడగగా పొంతన లేని సమాధానం ఇచ్చారు. ఓ పక్క ప్రభుత్వం వారికి సూచనలు ఇస్తున్న అవి ఏమాత్రం లెక్కచేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా పిల్లలతో పనులు చేయిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కావున ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.



# ఎస్సీ కాలనీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశం.

ఇండియా అల్ట్రాటెక్ సిమెంటు సహకారంతో రోడ్డు మరమ్మత్తులను చేయించిన బి ఎల్ ఆర్ బ్రదర్ గాలం వెంకన్న యాదవ్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 19.**

ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి నిత్యం ప్రజా సంక్షేమం కోసం తపన పడుతున్నారని నియోజకవర్గ ప్రజలు తన బంధువులుగా ప్రేమతో ఆదరిస్తున్నారని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ అన్నారు.దామరచర్ల ఎస్సీ కాలనీ వాసులు బురద రోడ్డు సమస్యతో నిత్యం ఆవేదన చెందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.ఇట్టి మరమ్మత్తుల నిమిత్తం ఇండియా అల్ట్రాటెక్ సిమెంటు యాజమాన్యం నాలుగు టిప్పర్ల కంకర సహకారం చేశారు.ఈ రోడ్డు మరమ్మత్తు పనులను ప్రజల సౌకర్యార్థం గా డోజర్ వాహనంతో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ ఏర్పాటు చేయించారు.ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రజలకు అండగా ఆప్పుడిగా ఎల్లవేళలా స్పందిస్తున్నారని గాలం వెంకన్న యాదవ్ అన్నారు.



# నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**దోమ అక్టోబర్ 20 తెలంగాణ సమాజం రిపోర్టర్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశానుసారం నేడు దోమ మండల కేంద్రంలోనీ బస్ స్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం ఉంటుందని రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా (రైతు బంధు) ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతూ ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచన చేయడం జరిగింది.కావున మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్ కోరారు.

# బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు.టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.

# శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 19.**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు మూడుదుడ్ల శంకరయ్య అకాల మృతి తనని కలచివేసిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ వాపోయారు.నకిరేకల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు మూడుదుడ్ల శంకరయ్య శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ వారి ఇంటికి చేరుకుని శంకరయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట దేవులపల్లి వెంకన్న జైపాల్ రెడ్డి భాను ప్రసాద్ వంటపాక నక్షత్ జనగాం రాజశేఖర్ గౌడ్, సతీష్, నల్లగొండ మహేష్ గిరినివాస్ మధు సాయి వెంకన్న తదితరులు ఉన్నారు.





# నిరుద్యోగులకు అండగా నిరసన తెలుపుతూ కేంద్ర మంత్రి బండి సంజయ కుమార్ పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి

**దోమ అక్టోబర్ 20తెలంగాణ సమాజం రిపోర్టర్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా, ఎందరిని ఆపాలని చూసినా గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం జరిగేదాకా మా పోరాటం ఆగదు, బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ మారుతీ కిరణ్ బూనేటి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరుద్యోగులకు అండగా నిరసన తెలుపుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని అరెస్టు చేసిన పోలీసులుమారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులతో బిజెపి పోరాటాలను అడ్డుకోలేరు, ఎన్ని అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసినా బిజెపి నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆపదు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు, లాఠీ ఛార్జిలు ఆపకపోతే బిజెపి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.బిజెపి నాయకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# మృతుడి కుటుంబానికి స్నేహితుల అండ

**తెలంగాణసమాజం /నెక్కొండ:**

మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా దశ దిన కర్మ కు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ తరగతి మిత్రులు 55 వేల రూపాయలను మృతుడి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి,సూత్రపు శ్రీ వేణి పెరు మీద ఎస్ బి ఐ( %వాదీ×%) నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందించండం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము, కనకం రాజేష్,బి శ్వేతా,ఎస్ డి త్రైసిన్, జి రాజు, షేక్ సపీర్,బి మహేష్,ఎల్ రమేష్,రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి హెచ్ నరేష్,బి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులను ఆకట్టుకున్న వాసు ఆర్గ్గానిక్స్

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో**

వరంగల్ జిల్లా లోని వైద్యులను ఆకట్టుకున్న వాసు ఆర్గానిక్స్ స్థానిక సత్య సాయి గార్డెన్ లో శనివారం నిర్వహించిన పెడికాన్ కానీ కాన్ఫరెన్సు సంధర్భంగా స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన వాసు ఆర్గానిక్స్ స్టాల్ వైద్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వాసు ఆర్గానిక్ కంపేనిని ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ సెల్స్ నంద కిశోర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా బెస్ట్ క్వాలిటి డ్రగ్స్ ని ప్రజలకు అందిస్తు సేవ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవిశంకర్, ఎల్లాగౌడ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు




# ప్రమాదంలో మాదన్నపేట రోడ్డు ప్రజల ప్రాణాలకు ప్రమాదం

బుర్రి సాగర్ 07 బి ఎస్ పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాత్రంతా మాదనపేట రోడ్డు కాలువలో అవ్వ

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మండల్ నుండి మాదన్నపేట రోడ్డు మధ్యలో గల కాలువలో అవ్వ గుంత దాటపోయి ఆ గుంతలో నుండి కాలువలో పడి రాత్రంతా వణుకుతూ చావు బతుకుల్లో ఉన్నది పొద్దున వాకింగ్ వచ్చే గ్రామస్తులకు కనబడడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వచ్చి అంబులెన్స్ లో తీసుకెళ్లి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది మరి ఇలా ప్రాణాలు పోయే పరిస్థితిలో ఉన్న ఈ రోడ్డు ఎప్పుడు నోచుకుంటుంది రెండుసార్లు ఎమ్మెల్యే గారు ఈ దారి గుండా వచ్చి వెళ్లారు కానీ ఏ దుస్థితి ఏర్పడడానికి కారణం ఎవరు మాదన్నపేట చంద్ర పల్లి నల్లబెల్లికి వెళ్లే మార్గం ఇదివరకు శంకుస్థాపన రిబ్బన్లు కట్ చేసిన గత ప్రభుత్వం టిఆర్ఎస్ లో సాంక్షన అయినా ఎన్ని రోజులు అయినా పట్టించుకోని అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న మాదన్నపేట రోడ్డును పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు, ఎలా చెప్పమంటారు మా బాధలు సుమారు ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకు చంద్రయ్య పల్లి మాధన్నపేట కమ్మపల్లి నల్లబెల్లి నుండి నర్సంపేటకు నిరంతరం మార్కెట్ కు వస్తున్న జనాలతో కూడిన రద్దీ ఉంటుంది సాయంత్రం 10 గంటల వరకు ఇలాంటి రోడ్డు రిబ్బన్లు కట్ చేయడమే తప్ప రోడ్డు మరమ్మతులు చేయకపోవడం శోచనీయం దురదృష్టకరం ఇంకెంతకాలం ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ఇలా నిర్లక్ష్యం చేస్తారో మనుషుల ప్రాణాలు పోయేదాకా సోయి లేని ప్రభుత్వం అనాలా గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తుంది అనడంలో ఇదే ఉదాహరణ చూసుకోవచ్చు ఆవేదనతో ఉన్న ఆ మార్గం నుండి వెళ్లే వివిధ గ్రామాల ప్రజలు





# గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డిజిపి

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

# సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి డిమాండ్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 19.**

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్,మరియు టిఫా సేవలను వెంటనే పునరుద్ధరణ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ %వా%.కిరణ్ కుమార్ కు %జూవీ% పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి అని, పేదలకు, మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్ ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు.ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు,పక్షవాతం బాధితులకు, ఇతర వ్యాధులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళడం వల్ల ప్రజలు ఆర్థికఇబ్బందులుఎదుర్కొంటున్నారు అని తెలిపారు. మహిళలకు ఉపయోగపడే టిఫా స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు అని, 30 లక్షలు ఖర్చు పెట్టినా ఉపయోగం లేకపోవడంతో మహిళలు బయట ప్రయివేటు ఆసుపత్రిలో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు. సీటీ స్కాన్ కు, టిఫా స్కానింగ్ కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.గత కాలంగా త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గుండె సంభవించి వెంటనే ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు రమేష్, భద్రం, ఉపేంద్ర, సాగర్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు





# నంబర్.ప్లేట్.రిజిస్ట్రేషన్.లేకుండాతిరుగుతున్న 55 ద్విచక్రవాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 19**

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంవాహనాలకురిజిస్ట్రేషన్,నెంబర్ ప్లేట్ ఖచ్చితంగావుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నగరంలో నెంబర్ ప్లేట్ , రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎద్దైనా నేరాలలో మీవాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు ఆవుతాయని అన్నారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలుచాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ. చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టమని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు.ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు ఎస్సై రవి,సాగర్, రాము పాల్గొన్నారు.






# విశాఖ శారదపీఠానికి సర్కార్ ఝలక్

## గత ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలు రద్దు

## సంచలన నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం

**అమరావతి,అక్టోబర్ 19 (తెలంగాణ సమాజం):**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న విశాఖపట్నంలోని శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతికి చంద్రబాబు ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. గత ప్రభుత్వం విశాఖపట్నంలో ఈ పీఠానికి 15 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అందుకు సంబంధించిన అనుమతులను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వం శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో శారదా పీఠానికి 15 ఎకరాలను కేటాయిస్తూ గత జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ స్థలం విలువ రూ. 220 కోట్ల ఉంటుందని ఆరోపణలు వచ్చాయి. నాటి జగన్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్ర ఆరోపణలు సైతం వ్యక్తమైన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆంధ్ర ఓటరు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు, అవినీతి, అక్రమాలపై కూటమి ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. అందులోభాగంగా గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను రద్దు చేసింది. అందులోభాగంగా శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతికి కేటాయించిన స్థలానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేసింది. ఈ అనుమతులకు సంబంధించిన రద్దు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశముందని సమాచారం. 2014 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా పరిమితమయ్యారు. ఇక 2019 ఎన్నికల్లో అధికారం పీఠం అందుకునేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. ఆ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర సైతం చేశారు. అందులోభాగంగా తాను హిందువుననే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అలా విశాఖలోని శారదాపీఠం శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి దోస్తి కుదిరింది. ఆయనతో కలిసి తిరుమల శ్రీవారిని సైతం వైఎస్ జగన్ చేసుకున్నారు. ఇక 2019 ఎన్నికల్లో జగన్ పార్టీ 151 స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలపై స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సైతం స్పందించారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ అవసరం చాలా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. విశాఖలోని శారదాపీఠానికి నాటి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులే కాదు... ఉన్నతాధికారులు సైతం క్యూ కట్టారు. అయితే గతంలో విశాఖపట్నం నగర శివారులో ఈ శారదా పీఠం ఉండేది. ఇక జగన్ ప్రభుత్వం.. ఈ శారదా పీఠానికి 15 ఎకరాలు కేటయించింది. ఈ కేటాయింపులపై విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అలాగే తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హైదరాబాద్ నగర శివారులో విలువైన భూములను శారదా పీఠానికి కేటాయించారు. ఈ వ్యవహారంపై కూడా ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ఈ శారదా పీఠాధిపతి ఆధ్వర్యంలో మరోసారి అధికారం కోసం కేసీఆర్ యాగం సైతం నిర్వహించిన సంగతి తెలిసిందే.

# రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

**నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు**

**వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు**

**ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు**

**గ్రూప్-1 పరీక్షలు యధాతథంగా సాగతాయి**

**మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం**

**సిఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ**

**హైదరాబాద్,అక్టోబర్19 (తెలంగాణ సమాజం):**



బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం. 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్ల ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహాలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

## వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై జిఎస్టీ తగ్గింపునకు సుముఖం

## సీనియర్ సిటీజన్ల బీమా పాలసీలపై జిఎస్టీ మినహాయింపుపై చర్చ

**న్యూఢిల్లీ,అక్టోబర్ 19( తెలంగాణ సమాజం):**

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అలాగే రూ.10 వేల్లోపు ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది.అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. సాధారణ పౌరులకు నిర్దేశిత పరిమితి వరకు మినహాయింపు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య, సాధారణ బీమా ప్రీమియంలపై జీఎస్టీ విధించే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా టర్మ్, ఆరోగ్య బీమా పాలసీలను మినహాయించాలన్న చర్చ జరిగింది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్‌తో పాటు రూ.5 లక్షల వరకు తీసుకునే ఆరోగ్య బీమాపై జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. రూ.5 లక్షల కవరేజీ దాటితే 18 శాతం జీఎస్టీ విధించనున్నారు. సీనియర్ సిటిజన్లకు మాత్రం కవరేజీతో సంబంధం లేకుండా.. జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ విషయంలో మంత్రివర్గ సహచరుల నుంచి ఏకాభిప్రాయం వ్యక్తమైందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి తెలిపారు. బీమా ప్రీమియంలపై జీఎస్టీ తొలగించాలన్న డిమాండ్ల వేళ గత నెల జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు 13 మంది సభ్యులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. సామ్రాట్ చౌదరిని కన్వీనర్‌గా నియమించారు. ఇందులో ఏపీ, తెలంగాణతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఈ నెలాఖరుకు కౌన్సిల్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# గ్రూప్-1 నిర్వహించలేని అసమర్థులు

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల**

**వారిని నమ్మితే మోసం తప్పదని హెచ్చరిక**

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

గత పదేళ్లుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ -1 పరీక్ష నిర్వహించ లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నియమాకాలను భర్తీ చేస్తుందని వివరించారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయన్నారు. జీవో 29పై అనవసర అపోహాలు సృష్టిస్తున్నారని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ....బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి వివాదాలు సృష్టిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో29 వల్ల 3,800 మందికి ఎక్కువగా మెయిన్స్ రాసే అవకాశం దక్కిందని చెప్పారు. రిజర్వేషన్లలో అన్యాయం ఉంటే కోర్టులు ఊరుకుంటాయా? సింగల్ బెంచ్, డివిజన్ బెంచ్ ఓకే చేశాయి కదా అని తెలిపారు. కొంతమంది రాజకీయ నేతలు 33,383 మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న పనిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కోర్టు దిక్కరణకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారని అన్నారు.

# విద్యుత్ ఛార్జీల నియంత్రణ ఏదీ

## ట్రూ అప్ ఛార్జీలపై పొంతన లేని ప్రకటనలు

**అమరావతి,అక్టోబర్19 (తెలంగాణ సమాజం):**

విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం, విద్యుత్ బిల్లుల భారం తగిస్తాం అని ఉమ్మడి మేనిఫెస్టో (ఆరవ పేజీలో) హామీనిచ్చి అధికారానికి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలి. సర్దుబాటు చార్జీలు విద్యుత్ వాడకానికి సంబంధించినవే. అంతకన్నా ముఖ్యంగా రెండున్నరేళ్ల క్రితం వాడిన కరెంటుకు ఇప్పుడు చెల్లించాలనడం దారుణం. కూటమి సర్కారు చార్జీలను నియంత్రించడం కాదు సరికదా మరింత విశృంఖలం గావిస్తున్నది. బిల్లుల భారం తగ్గించడం గాక పెనుభారం మోపుతోంది. ఏలినవారు విజ్ఞతతో యోచించి ప్రతిపాదిత 'సర్దుపోటు'ను ఉపసంహరించడం అందరికీ శ్రేయస్కరం! సర్దుబాటు చార్జీల మూలంగా యూనిట్‌కు రూ.1.27 మాత్రమే భారం పడుతుందని డిస్కాముల వివరణ పత్రం పేర్కొన్నది. రాష్ట్ర వ్యాప్త విద్యుత్ వినియోగం, సర్దుబాటు చార్జీ సగటు లెక్కించి ఆ మొత్తం తేల్చేశారు. కానీ వాస్తవానికి సర్దుబాటు చార్జీలను ఆయా త్రైమాసికాలనుబట్టి, ఆయా డిస్కాములు ఎంత చొప్పున వసూలు చేయవచ్చునో ఇ.ఆర్.సి నిర్ణయిస్తుంది. ఆ ప్రకారం అది ఒక్కో డిస్కాముకు ఒక్కో త్రైమాసికానికి యూనిట్‌కు ఒక్కో విధంగా ఉంటుంది. ఈ మాత్రం లాజిక్ కూడా లేకుండా ప్రజలను మభ్యపుచ్చేందుకు ప్రభుత్వ రంగంలోని డిస్కాములు యత్నించడం దారుణం. అంతేగాక ఇది పేదలకు పెనుభారం. ప్రస్తుతం వున్న టారిఫ్ ప్రకారం రోజుకు ఒక్క యూనిట్ మించకుండా (నెలకు 30 యూనిట్లు) వాడే నిరుపేదలు ఒక్కో యూనిట్‌కు ఇంధన చార్జీగా రూ.1.90, అదే నెలకు 400 యూనిట్లకు పైబడి వాడే సంపన్నులు యూనిట్‌కు రూ. 9.75 చొప్పున చెల్లించాలి. డిస్కాముల వివరణలో పేర్కొన్న సర్దుబాటు రూ.1.27 మాత్రమే అనుకున్నా నిరుపేదల ఇంధన చార్జీకి అదనంగా 67 శాతం చెల్లించాలి. అదే సంపన్నులకు మాత్రం అది 13 శాతమే! మొత్తం విద్యుత్ సంస్కరణల మాటున జరిగేవి ఇలాంటి మాయాజాలాలను ప్రజలు గుర్తించాలి. 11 వేల కోట్లకు పైగా సర్దుబాటు చార్జీ కూడా ఈ వరుసలోనే ఉందని వార్తలొచ్చాయి. అంటే మొత్తం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు చెల్లించాలన్నమాట. ఇప్పటికే అధిక ధరలు, తరుగుతున్న ఆదాయాలతో సతమతమవుతున్న ప్రజానీకం పులి మీద పుట్రలా పడిన విద్యుత్ భారాన్ని ఎలా చెల్లించగలం అని ఆందోళన చెందుతున్నారు. జనం గందరగోళ పడుతుండగా ఈ సర్దుబాటు చార్జీలకు ఇప్పటి ప్రభుత్వానికి సంబంధం లేదని డిస్కాములు అక్టోబర్ 1న సుదీర్ఘ వివరణ ఇచ్చాయి. ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ వంటి పేరుతో ఎప్పుడో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు చార్జీ వసూలు చేయడమేమిటి? వాటిని రద్దు చేయండి' అని ప్రజలు చాలా ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా పాలకులు వెనక్కు తగ్గడంలేదు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోవున్నా ఈ విషయంలో మాత్రం మార్పు లేదు. సర్దుబాటు చార్జీలను నిర్ణయించి, ఆ మొత్తాన్ని వినియోగదార్ల నుండి ఎప్పుడు ఎన్ని వాయిదాల్లో వసూలు చేయాలో ఇఆర్‌సి ఉత్తర్వులిస్తుంది. కాబట్టి ఈ మొత్తం ప్రక్రియ ఒక త్రైమాసికం పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా పూర్తి కావాలి. అధికారం ఏ పార్టీ చేతిలోవున్నా విద్యుత్ భారాలు, ఆ విధానాలూ అలాగే కొనసాగుతున్నాయి! ఒప్పందాలు కుదుర్చుకున్న ప్లాంట్ల నుండి రాష్ట్రంలో డిమాండ్‌కు తగినంత విద్యుత్ సరఫరా కావడం లేదంటూ ఓపెన్ మార్కెట్‌లో అధిక ధరకు పవర్ ఎక్స్ఛేంజి నుండి డిస్కాములు భారీగా కొనుగోలు చేశాయి. ఇవన్నీ ఆనాటి ప్రభుత్వ పెద్దల ఆదేశానుసారమే జరిగాయన్న విషయం మరువరాదు.

# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం

**రాజధాని కలను సాకారం చేస్తున్నాం**

**అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం**

**సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,అక్టోబర్19 (తెలంగాణ సమాజం):**

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానిక మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. దైవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం'అని వెల్లడించారు.'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర బిజెపి నేతలు

## విష్ణువర్ధన్ రెడ్డి, పీవీఎన్ మాధవ్‌లకు మరత్వాడా బాధ్యతలు

**అమరావతి,అక్టోబర్ 19 (తెలంగాణ సమాజం)**

:దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలకు అధినాయకత్వం బాధ్యతలు అప్పగిస్తోంది. గతంలో కర్ణాటక, తెలంగాణ సహా పలు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీ బీజేపీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, సోము వీర్రాజు వంటి నేతలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ సారి మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఏపీ బీజేపీ నుంచి ఉపాధ్యక్షులుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, పీవీఎన్ మాధవ్‌లతో పాటు రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్న మధుకర్ ను మూడు ప్రాంతాలకు పరిశీలకులుగా నియమించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే నాందెడ్ ప్రాంతానికి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని పరిశీలకునిగా నియమించారు. హైకమాండ్ ఆదేశాలతో నాందెడ్ వెళ్లిన ఆయన ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో రైతులు ఓబీసీలు మెజారిటీ వర్గం మరాఠీ ఓటర్లు సైతం బిజెపి కూటమిని బలపరుస్తున్నారని ఆయన నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేయడం, పంటలకు గిట్టుబాటు ధరలు, శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించటం ఓటర్లు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మరో ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాసిక్ ప్రాంతానికి పరిశీలనిగా వెళ్లారు. నాసిక్ లో కూడా తెలుగు వారు ఉంటారు. షిరిడికి వెళ్లే భక్తులు దగ్గరలో ఉన్న నాసిక్ కు కూడా వెళ్తాంటారు. జ్యోతిర్లింగ క్షేత్రం ప్రసిద్ధి చెందినది. టూరిజానికి ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో బీజేపీకి గట్టి పట్టు ఉంది. ఈ సారి ఎన్నికల్లో మరోసారి అక్కడ బీజేపీ జెండా ఎగురవేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ ప్రయత్నంలో పరిశీలనకునిగా మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వెళ్లారు. ఇక బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉన్న మధుకర్ ను మరత్వాడా ప్రాంతానికి పరిశీలకునిగా నియమించారు. పరిశీలకుని విధులు బీజేపీలో కీలకంగా ఉంటాయి. క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయడం మాత్రమే కాకుండా.. ప్రచార సరళిని సమన్వయం చేయడం, అభ్యర్థికి పార్టీకి మధ్య సమన్వయం చేయడం, ఓటర్లను నేరుగా కలిసే బృందాలకు దిశానిర్దేశం చేయడం వంటివి చేస్తూంటారు. అభ్యర్థుల విజయంలో పరిశీలకుల విధులు కీలకంగా ఉంటాయని భావిస్తారు.

# ఉచిత ఇసుక ఎక్కడో చెప్పండి

**ఇచ్చిన హామీలను అమలు చేయండి**

**కూటమి ప్రభుత్వానికి బొత్స డిమాండ్**

**విశాఖపట్నం,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. ఉచిత ఇసుక ఎక్కడ దొరుకుతుందో చెప్పాలని ప్రశ్నించారు. ఎప్పటి నుంచి ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తారో చెప్పాలని నిలదీశారు. గతంలో ఇసుక దోచేశారన్నారు కదా.. ఇప్పుడు ఉచిత ఇసుక ఎందుకు అమలు చేయలేకపోతున్నారని అడిగారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఎక్కడైనా గతం కంటే తక్కువ ధరకు ఇసుక దొరుకుతుందో చెప్పాలని అన్నారు. హామీల విషయంలో కూటమి ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని తాము పెద్దగా ఈ ప్రభుత్వంపై విమర్శలు చేయలేదని అన్నారు. కూటమి పెద్దలు ఢిల్లీ వెళ్లివచ్చిన తర్వాత 2026లో ఎన్నికలు వస్తున్నాయని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు అంత సమయం అవసరం లేదని అర్థమైంది.. కూటమి నేతలే ఆ సమయాన్ని కుదించుకున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టన్ను ఇసుకను 475 రూపాయలకు ఇచ్చామని... అప్పట్లో లారీ ఇసుక ఎంత ధర ఉందో కూటమి ప్రభుత్వంలో ఎంత ధర ఉందో ప్రజలే చూడాలని బొత్స సత్యనారాయణ అన్నారు.గతంలో నాసిరకం మద్యం అన్నారని.. ఇప్పుడు అదే మద్యం ఎలా అమ్ముతున్నారు... ఎక్కడైనా బ్యాన్ చేశారా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. 'మద్యం ధరలు గత ప్రభుత్వాల కంటే, ఇతర రాష్ట్రాల కంటే తగ్గిస్తానన్నారు.. ఇప్పుడేం చేశారు. నిత్యవసర ధరలు పెరిగాయి. ఇచ్చిన హామీలు నిండా ఒక సంవత్సరం అయినా అమలు చేయాలి కదా. రైతు భరోసా, రైతుకు ఎప్పుడు సహాయం చేస్తారు.. వ్యవసాయం మీద కూటమి ప్రభుత్వం మానిటరింగ్ చేస్తుందా. వ్యవసాయ మంత్రికి కూడా రైతుల సమస్యల గురించి తెలుసు కదా.. ఎందుకు రైతులకు సహకారం అందించడం లేదు. అగ్గి పెట్టి కోసం కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నాం.. ప్రభుత్వం ఇప్పటికైనా సమాధానం చెప్పాలి. గొర్లలో చిన్నారులు చనిపోవడానికి. మెయింటినెన్స్ కాంట్రాక్ట్‌లో గొడవల వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చింది.. విశాఖలో బయటపడిన డ్రగ్స్ వ్యవహారం ఏమైంది ... అది బయట పెట్టాలి' అని బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

# ప్రమాదాల్లో బలవుతున్న అమాయక ప్రజలు

**హైదరాబాద్,అక్టోబర్19(తెలంగాణ సమాజం):**

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్న ప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నిత్యం రహదారులు నెత్తురోడుతున్నాయి. దీనికితోడు ట్రాఫిక్ ఫ్రీగా నగరం లేకుండా పోయింది. రాంగ్ రూట్ డ్రైవింగ్ సాగుతోంది. ఇకపోతే వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి ఆపై ఆపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక మంది అమాయక ప్రజలు బలవుతున్న పరిస్థితి. ప్రమాద దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అవుతున్నాయి. అయినా వాహనదారుల్లో మార్పు రావడం లేదు. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నా..పట్టించుకోవడం లేదు.

# వచ్చే నెలలో అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

## ఇప్పటి నుంచే ఏర్పాట్లపై టిటిడి దృష్టి

**తిరుచానూరు,అక్టోబర్19(తెలంగాణ సమాజం)**

:శ్రీవారి పట్టపురాణి శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేళయింది. ఏటా కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతాయి. నవంబర్ 28 నుండి డిసెంబర్ 6 వరకు జరిగే శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తిరుచానూరు ముస్తాబు అవుతోంది. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టిన టిటిడి పనుల్లో నిమగ్నమైంది. ఈ మేరకు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లను టిటిడి జెఈవో వీరబ్రహ్మం పరిశీలించారు. అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్, హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడి రోడ్డు తదితర ప్రాంతాలను జేఈఓ వీరబ్రహ్మం పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడి లోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన పంచమి తీర్థం లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి రోడ్డులోని గోశాల వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అర్థం అయ్యేలా తమిళ భాషలోనూ సైన్ బోర్డులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు జేఈఓ వీరబ్రహ్మం. ఇక అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతా పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు టిటిడి సివిఎస్వో శ్రీధర్ తెలిపారు.పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టిటిడి సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు తో పాటు పలువురు అధికారులు కూడా పర్యవేక్షించారు.



# మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ పత్రాలు

## అందజేత మాలిష్ విజయ్ కుమార్ రెడ్డి

**దోమ అక్టోబర్ 20 తెలంగాణ సమాజం రిపోర్టర్**

దోమ మండల పరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ పత్రాలను వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారంతో అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోమ మల్లీ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదవ రెడ్డి టి నరేందర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ వెంకట్ సార్ విలేజ్ సెక్రెటరీ షాహినా బేగం బంగ్లా యాదయ్య జి శ్రీకాంత్ రెడ్డి సాహెబ్ ఖాన్ అర్జున్ రెడ్డి పి సత్యనారాయణ తదితరులు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ముత్యాలమ్మ ఆలయ ధ్వంసంపై ఆగ్రహం

## హిందూ సంఘాల ఆందోళనతో ఉద్రిక్తత

**హైదరాబాద్,అక్టోబర్ 19(తెలంగాణ సమాజం):**

సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతకు దారి తీశాయి. హిందూ సంఘాల కార్యకర్తలు పదుల సంఖ్యలో ఆలయ పరిసరాల్లోకి చేరుకుని నిరసనలు తెలిపారు. ఆలయం వెనుక ఉన్న మసీదు వైపు హిందూ సంఘాలు కదులుతుండగా.. మత ఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉందనే భయాల నడుమ పోలీసులు లాఠీలు ఝుళిపించారు.




# సినిమా వార్తలు

## కాస్ట్ కౌచింగ్

# అంతా దుష్ప్రచారమే

## తెలుగు పరిశ్రమపై అనన్య నాగళ్ల

అచ్చ తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పిరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్పు అని ఆనన్య సమాధానమిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుంగా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

# బాలకృష్ణ అన్‌స్టాపబుల్ - 4 రెడీ

## తొలుత బన్నీతో అనుకుని షూటింగ్ పార్ట్ పూర్తి

## తాజాగా బాబు, పవన్‌తో ఉంటుందని ప్రచారం

నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఓటీటీ షో 'అన్‌స్టాపబుల్' సీజన్ 4' స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. దీపావళి పండగని పురస్కరించుకొని తొలి ఎపిసోడ్ రిలీజ్ చేసేందుకు ప్రయ్నత్నాలు జరుగుతున్నాయి. అయితే అన్ స్టాపబుల్ 4 ఫస్ట్ ఎపిసోడ్‌కు అల్లు అర్జున్ గెస్ట్‌గా రానున్నట్లు వార్తలు వచ్చాయి. పుష్ప 2 మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో పుష్ప టీమ్ గెస్ట్ లుగా రానున్నారు. అయితే ఈ ఎపిసోడ్ షూట్ ఇప్పటికే పూర్తయినట్లు సమాచారం. కాగా పుష్ప మూవీ డిసెంబర్‌లో రిలీజ్ కానుండటంతో ఈ ఎపిసోడ్‌ని మూవీ రిలీజ్ టైమ్‌లో విడుదల చేద్దామని ప్లాన్ చేశారట. దీంతో ఫస్ట్ ఎపిసోడ్ కోసం ఇద్దరు ప్రభుత్వాధినేతలను పిలుస్తున్నట్లు సమాచారం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ షోకి మరోసారి గెస్ట్‌గా రానున్నట్లు సమాచారం. అలాగే ఈ ఎపిసోడ్‌నే తొలి ఎపిసోడ్‌గా దీపావళి కానుకగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తుందట ఆహా. అయితే చంద్రబాబు నాయుడితో పాటు ఈ ఎపిసోడ్‌లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న అఫిషియల్‌గా ఎలాంటి సమాచారం లేదు. కాగా సోషల్ మీడియా వేదికగా బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్‌గా నడుస్తున్న గొడవలకి ఈ షో ఏమైనా ఫుల్ స్టాప్ పెడుతుందా చూడాలి.



## రజనీ సార్ సూచనను

# పట్టించుకోలే..

## మనసులో మాట బయటపెట్టిన రాహుల్ సిప్లిగంజ్

'నాటునాటు'తో ఆస్కార్ స్టేజ్‌పై ప్రదర్శన ఇచ్చి.. ఎంతోమంది అభిమానాన్ని చొరగొన్న తెలుగు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తాజాగా ఆయన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో పలు విశేషాలు పంచుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్‌తో దిగిన ఓ ఫొటో వైరల్‌గా మారడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితంలో తాను చేసిన తప్పు అదేనని.. అందుకు ఎంతో బాధపడుతున్నానని చెప్పారు.'రంగమార్తాండ' సినిమా షూట్ వల్ల ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణతో నాకు అనుబంధం ఏర్పడింది. ఆ సినిమా షూట్‌లో ఉన్నప్పుడు.. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని అని ప్రకాశ్‌రాజ్‌కు తెలిసింది. దాంతో ఆయన నన్ను పిలిచి.. రేపు తాను రజనీకాంత్ సినిమా షూట్‌కు వెళ్తున్నట్లు చెప్పారు. నన్ను కూడా రమ్మన్నారు. అలా, 'అన్నాత్తే' షూట్‌కు వెళ్లా. రజనీ సర్‌కు నన్ను పరిచయం చేశారు. వెంటనే కాళ్లకు నమస్కారం చేశా. అయితే అప్పుడు ఆయన మూవీ కాస్ట్యూమ్స్ (సినిమాలో




కనిపించే లుక్)తో ఉన్నారు. నా ఇష్టాన్ని గమనించి ఫొటో దిగారు. సినిమాకు సంబంధించి తన లుక్ ఇంకా రిలీజ్ చేయలేదని.. కాబట్టి, సినిమా రిలీజ్ అయ్యే వరకూ ఆ ఫొటో ఎక్కడా షేర్ చేయొద్దని చెప్పారు. దాదాపు 10 రోజులు గడిచిపోయాయి. ఆనందం తట్టుకోలేక ఒకరోజు దాన్ని సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేశా. అది కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. హీరో లుక్ బయటకు రావడంతో నిర్మాణ సంస్థ కంగారు పడింది. నాకు తెలిసి జీవితంలో నేను చేసిన పెద్ద తప్పు అదే. ఒక అభిమానిగా ఇప్పటికీ బాధపడుతుంటా. ఆ తర్వాత దానిని డిలీట్ కూడా చేసేశా' అని రాహుల్ సిప్లిగంజ్ తెలిపారు. కథానాయికల్లో దీపికా పదుకొణె అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. 'ఆస్కార్' వేదిక మీద ఆమె తమని పరిచయం చేసినప్పుడు.. తాను ఎంతో ఆనందించానని అన్నారు.

## మేజర్ ముకుంద్

# వరదరాజన్ బయోపిక్

## అమరన్ మూవీలో శికార్తికేయన్, సాయపల్లవి జంట

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్' రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా చెన్నై వేదికగా దీని ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవిని శివకార్తికేయన్ ప్రశంసించారు.'మేజర్ ముకుంద్ వరదరాజన్ గురించి మొదట వార్తల్లో విన్నా. రాజ్ కుమార్ ఈ కథను వివరించినప్పుడు భావోద్వేగానికి గురయ్యా. ముకుంద్ గొప్ప లీడర్. కశ్మీర్‌లో 100రోజుల పాటు యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాం. రాత్రిపూట కావడంతో చలి ఎక్కువగా ఉండేది. ఈ చిత్రం క్లైమాక్స్ అందరినీ కంటతడి పెట్టిస్తుంది. ముకుంద్ అందమైన జీవితాన్ని, ఆయన కుటుంబాన్ని అందరూ గౌరవించేలా దీన్ని తీర్చిదిద్దాం. ఈ సినిమా కోసం ఆయన



కుటుంబాన్ని సంప్రదించినప్పుడు తమిళ హీరోతోనే తీయాలని వాళ్లు కోరారు. ముకుంద్‌కు తమిళ పరిశ్రమ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. నేను ఓ టీవీ ఛానల్‌లో వర్క్ చేస్తున్నప్పుడు సాయిపల్లవిని మొదటిసారి కలిశాను. నేను వ్యాఖ్యతగా వ్యవహరించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఇండస్ట్రీలో ఆమె పేరే ఒక బ్రాండ్. 'ప్రేమమ్'లో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయా. ఫోన్ చేసి ప్రశంసించా. ఆమె వెంటనే 'థ్యాంక్యూ అన్నా' అని చెప్పింది. నన్ను అన్నా అని పిలిచినందుకు అప్పుడు చాలా ఫీలయ్యాను. ఆమె గొప్ప నటి' అని అన్నారు. 'ఈ సినిమా దేశమంతా గర్వపడుతుంది. ఇటీవల కమల్‌హాసన్ ఈ చిత్రం చూసి భావోద్వేగానికి గురయ్యారు. టిష్యూలు దగ్గర పెట్టుకొని దీన్ని చూశారు' అని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. మణిరత్నం మాట్లాడుతూ..'ముకుంద్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి అందరూ తెలుసుకోవాలి. నేను సాయి పల్లవికి పెద్ద అభిమానిని. భవిష్యత్తులో ఆమెతో కలిసి వర్క్ చేయాలని కోరుకుంటున్నా' అని చెప్పారు. శివకార్తికేయన్ ఈ సినిమాకు సరైన ఎంపికని సాయి పల్లవి అన్నారు.